రాజకీయాల్లోకి రావాలనుకునే వారికి కేటీఆర్ ఐకన్ : మంత్రి పువ్వాడ

హైదరాబాద్ , మేజర్‌న్యూస్ : ఐటీ, పురపాలక, శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రాజకీయాల్లో ఓ కొత్త ట్రెండ్ సెట్టర్ అని, యూత్ ఐకాన్ గా అందరిని ఆకర్షిస్తు రాష్ట్ర ప్రగతికి తన వంతు కృషి చేస్తున్న కార్య దక్షుడని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్ ను కలిసి మొక్క ను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కేటీఆర్ మంత్రిగా, టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నక్సెస్ అయ్యారన్నారు. ఇప్పుడు రాజకీయాల్లోకి రావాలనుకునే యూత్ కి కేటీఆర్ ఐకాన్ గా మారారన్నారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా తనదైన శైలిలో కేటీఆర్ తన కార్యదక్షతను చాటుకుంటున్నారని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం సుదీర్ఘంగా సాగాలని, నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్, గాయత్రి రవి తదితరులు ఉన్నారు.

సాగుపై సీఎం కేసీఆర్ నజర్

రాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చేందుకు కంకణం

- సాగునీటి కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి
- అందులో భాగంగానే పంటల మార్పిడికి చర్యలు
- రైతుల గడపకు వ్యవసాయాధికారులు
- గత మూడు రోజులుగా ఏకబిగిన సమీక్షలు
- రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ

"తెలంగాణా రాష్ట్రాన్ని యావత్ దేశానికే అన్నపూర్ణగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కంకణం కట్టుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలకుల వివక్షకు గురైన తెలంగాణాను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిపేందుకు మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా సాగునీరు, తాగునీరు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పంటల మార్పిడీకి శ్రీకారం చుట్టారు. మార్కెట్లో డిమాండ్‌తో పాటు అధిక ధరలు ఉన్న పంటల సాగుకు ఉపక్రమించారు. ఇటీవల మూడు రోజుల పాటు ఉన్నతస్థాయిలో సమీక్షించిన సీఎం కేసీఆర్ రైతుల గడపముందుకు వ్యవసాయాధికారులు వెళ్లాల్సిందేనంటూ హుకూం జారీ చేశారు"

నీళ్లు...నిధులు..నియమాకాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలకులు తెలంగాణాకు తీవ్ర అన్యాయ చే స్తున్నారంటూ తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగింది. తెలంగాణా రాష్ట్ర సాధనే లక్ష్యంగా అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల ప్రజలు కలిసికట్టుగా ఉద్యమం చేశారు. ఉద్యమానికి ఊపిరిపోయిన నేతగా స్వంత రాష్ట్రానికి పాలన పగ్గాలు ప్రజలు అందచేశారు. మొదటిసారి చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టులు, పథకాలు కొనసాగించేందుకు రెండో సారి కూడా కేసీఆర్‌కు పగ్గాలు అప్పగించారు. అయితే రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి ప్రారంభించిన ప్రాజెక్టులు, పథకాలు యుద్ధప్రాతిపదికన కొనసాగించేందుకు కంకణం కట్టుకుని పనిచేస్తున్నారు. దీనితో పాటు దేశానికి అన్నపూర్ణగా ఉన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంణకు కట్టబెట్టేందుకు వ్యవసాయరంగాంలో, సాగు నీటి రంగంతో పాటు నూతరన వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ ఎప్పటికప్పుడు ముఖ్య మంత్రి పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా వర్షాభావంపైనే ఆధారపడ్డ తెలంగాణా మాగాన్ని ఇటు కృష్ణా, అటు గోదావరి నీటి తో తడపాలన్నదే ముఖ్యమంత్రి కేఈఆర్ దృఢ సంక ల్పం.

సాగుపైనే దృష్టి : తెలంగాణా రాష్ట్రాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మేటిగా నిలపాలని, దీనితో పాటు రాష్ట్ర రైతాంగాన్ని లక్షాధికారులుగా చేసేందుకు సీఎం కేసీఆర్ ఎంతో పట్టుదలతో కార్యదీక్షతో 'పంటల మార్పు'కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిందే తడువుగా రాష్ట్రంలోని రైతులు దాదాపుగా ప్రభుత్వం తెలిపిన, మార్కెట్‌లో గిట్టుబాటు ధర ఉన్న పంటలనే సాగుచేస్తుండడం సీఎంపై ఉన్న నమ్మకాన్ని రుజువు చేస్తున్నది. అయితే ఇటు ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలను సాగులోకి తీసుకొచే బృహత్ పథకాలు, అలాగే తనపై ఉన్న నమ్మకంతో ఒక్క మాట చెబితే అలాగే ఫాలో అవుతున్న రైతులకు వ్యవసాయపంటల సాగులో కూడా ఎలాంటి ఇబ్బందులు రైతులకు కలుగకుండా యావత్ వ్యవసాయశాఖ అధికారులను రైతుల గడప వద్దకు వెళ్లాలని ఆదేశించారు. దీంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట ఉత్పత్తి చేసేందుకు దోహదపడుతుందన్న ఆశలు రైతుల్లో రేకెత్తించాయి.

రెండు రోజులు...సుదీర్ఘ సమీక్షా : దపాలన్న సాగులో పరివర్తన రావాలి.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి.. తెలంగాణ రైతు ధనిక ఆరైతుగా మారాలి.. అన్నదాతలు సంఘటిత శక్తిని చూపాలి అని వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారితో పాటు రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనర్‌ను సీఎం ఆదేశించిన విషయం తెలిసిందే.!. ఇటీవల రెండు రోజుల పాటు ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ ఒకరోజు పొద్దస్తానం నీటిపారుదల ప్రాజెక్టులపై, మరో రోజు కేవలం వ్యవసాయంపై అదికూడా పంటల మార్పిడిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమీక్షద్వారా ఇటు రాష్ట్రంలో సాగుపైనే సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించినట్లు అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ ఏడాది రైతులు పండించిన పంటలన్నీ గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే ఖరీదు చేసింది. ప్రస్తుతం కరోనా వైరస్ కారణంగా ప్రభుత్వం ఖరీదు చేసిందని, వచ్చే ఏడాది అలాంటి ఆశలు పెట్టుకో వద్దని సీఎం బహిరంగంగా రైతులకు తెలిపిన విషయం తెలిసిందే!.

మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలే : సీఎం కేసీఆర్ తెలుపడంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ప్రభుత్వం చెప్పిన, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలే వేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడం...పంటలకు తెగుళ్లు పట్టకుండా గ్రామాలకు వెళ్లి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు కూడా. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను విత్తడంతో ఈ వర్షాకాలంలో రైతులకు గిట్టుబాటుధర ఇబ్బందులు ఏమాత్రం తలెత్తబోవని ప్రభుత్వం భావిస్తున్నది.

నిత్యం 4 టీఎంసీలు ఎత్తిపోయాలె : వర్షాలు కురుస్తుండడంతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో దిగువకు వర్షపు నీరు వస్తున్న దని, వచ్చిన వర్షపునీటిని ఎక్కడికక్కడే ఒడిసిపట్టాలని సీఎం అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. దీనితో పాటు కృష్ణా, గోదావరి నదుల నుంచి నిత్యం 4టీఎంసీలను ఎత్తిపోయాలని, ముందుగా చెర్వులు నింపుకుంటూ తర్వాత రిజర్వాయర్లు నింపాలని సీఎం ఆదేశంతో నీటిపారుదలశాఖ అధికారులు అందుకు వీలుగా కార్యాచరణప్రణాళికలు రూపొందిస్తున్నారు.

మహింద్రా వర్సిటీ ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మహీంద్రా యూనివర్సిటీని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మహీంద్రా గ్రూప్ సంస్థల ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాతో కలిసి ఆన్లైన్ మాధ్యమం ద్వారా ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. మహీంద్రా గ్రూప్ సంస్థల మాదిరిగా యూని వర్సిటీ సైతం అత్యున్నత అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను నెలకొల్పుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అధిక ప్రాధాన్యమివ్వాలని యూనివర్సిటీ యాజమాన్యానికి కేటీఆర్ సూచించారు. యూనివర్సిటీ రూపకల్పనలో క్రియాశీలక పాత్ర వహించిన ఆనంద్ మహీంద్రాకు, మహీంద్రా గ్రూప్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలిపారు.

కోవిడ్ నిబంధనల ప్రకారమే గణేశ్ ఉత్సవాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : భాగ్యనగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను కోవిడ్19 మార్గదర్శకాల ప్రకారమే జరుపుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పిలుపునిచ్చింది. గురువారం బేగంబజార్లోని బహేతిభవన్‌లో అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంతరావ్, ఉపాధ్యక్షుడు రామరాజుల నేతృత్వంలో ఉత్సవ సమితి సమావేశమైంది. ఈ సందర్భంగా బాలగంగాధర తిలక్ 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోవిడ్ మార్గదర్శకాల ప్రకారం భక్తులు మాస్కు ధరించడం, భౌతికదూరం పాటించడం, శానిటైజర్లు ఉపయోగించాలని కోరారు.

మంత్రి కేటీఆర్ కృషితో నేతన్నలకు చేతి నిండా పని : ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సిరిసిల్ల నేతన్నలు గత ప్రభుత్వాల హయాంలో ఆత్మహత్యలు చేసుకుంటే, టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేతినిండా పనిదొ రుకుతుందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించే విధంగా అందర్ని ప్రోత్సాహించిన వ్యక్తి కేటీఆర్ అని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల అభివృద్ధిపై ఉప్పల శ్రీనివాస్ గుప్తా రూపొందించిన డ్యాకుమెంటరీని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కర్నె ప్రభాకర్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డ్యాకుమెంటరీ నిర్మాత ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సిరిసిల్లపై రెండు నెలలు కష్టపడి డ్యాకుమెంటరీని రూపొందించినట్లు వెల్లడించారు.

సరస్వతి కాలువ నుంచి నీటి విడుదల

హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి సరస్వతీ కాలువకు అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శుక్రవారం నీటిని విడుదల చేశారు. పోచంపహాడ్ వద్ద ప్రత్యేక పూజలు చేసి స్విచ్‌నొక్కికాలువ నీళ్లను వదిలారు. ఈసందర్భంగా మంత్రి అల్లోల మాట్లాడుతూ వానాకాలం పంటల కోసం వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 35వేల ఎకరాలకుపైగా చివరి ఆయకట్టు వరకూ సాగునీటిని అందిస్తామని చెప్పారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరస్వతీ కెనాల్ నీటితో చెరువులను కూడా నింపు కోవాలసి అన్నారు.

రక్తదానంలో టీఆర్ఎస్ నేతల సరికొత్త రికార్డు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ :ఒకే రోజులో అత్యధికంగా రక్తదానం చేసి టీఆర్ఎస్ నాయకులు కొత్త రికార్డు సృష్టించారు. రక్తదానం చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీఆర్ఎస్ నేతలు స్థానం సంపాదించారు. మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 867 మంది ఒకేరోజు రక్తదానం చేసిన రికార్డ్ ఉంది. అయితే ఈ రికార్డును టీఆర్ఎస్ బద్దలు కొట్టారు. ఏకంగా సుమారుగా రెండు వేల మంది రక్తదానం చేసి సరికొత్త రికార్డు నెలకొల్పారు. రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదానాన్ని సేకరించింది. మెగా రక్తదాన శిబిరంలో హోంమంత్రి మొహమ్మద్ అలీ మంత్రులు పువ్వాడ అజయ్. తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టుక నుంచి చనిపోయే వరకు కాంగ్రెస్‌వాది పీవీ

- పీవీ ఎల్లప్పుడూ కాంగ్రెస్‌కు గర్వకారణం
- పీవీ స్ఫూర్తితో పనిచేసి 2023లో అధికారంలో వస్తాం
- ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ
- పీవీ శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభం
- ఆర్థికసంస్కరణలు తెచ్చిన గొప్ప ప్రధాని పీవీ
- క్లిష్టపరిస్థితుల్లోను ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న పీవీ
- మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్
- సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా ఎదిగిన పీవీ
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దివంగత నేత, మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు మన వాడు, పీవీ మాకు ఎల్లప్పుడూ గర్వకారణమని కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాభ వన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ శత జయంతి వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ వీడియో ద్వారా సందేశాన్ని పంపారు. పీవీ ఘనకీర్తిని కొనియాడారు. పీవీ నరసింహారావు శత జయంతి వేడుకలను పార్టీ ఏడాది పాటు నిర్వహిస్తోందని చెప్పారు. పీవీ గురించి ఎవరు వేడుకలు నిర్వహించిన స్వాగతిస్తామని సోనియా చెప్పారు. పీవీ స్ఫూర్తితో పని చేసి 2023లో తెలంగాణలో అధికారంలోకి వస్తామని సోనియా విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శత జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ పీవీపై ప్రశం సల వర్షం కురిపించారు. పీవీ మాకు ఎల్లప్పుడూ గర్వకారణం. ఆయన శతజయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఏడాదిపాటు నిర్వహిస్తోంది. పీవీ గురించి ఎవరు వేడుకలు చేసిన స్వాగతిస్తామన్నారు. మరో సందేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ పీవీ శతజయంతి వేడుకల నిర్ణయం మంచి ఆలోచన అని, ఆయన క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రవేశపె ట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆదర్శవంతమైన వ్యక్తి పీవీ. ఆర్థిక సంస్క రణలు తెచ్చిన గొప్ప ప్రధాని. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్నారు. పీవీ సంస్కరణల వల్లనే దేశం ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడింది అని మన్మోహన్ సింగ్ కొనియాడారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పీవీ వంగ రలో ఓ సామాన్య కార్యకర్తగా పని చేసి ప్రధాని స్థాయికి ఎదిగారు. ఆయనతో వ్యక్తిగతంగా నాకు మంచి పరిచయం. భూసంస్కరణలు తెచ్చిన ఘనత పీవీది. పుట్టుక నుంచి చనిపోయే వరకు కాంగ్రెస్ వాది. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా భూసంస్కరణలు తెచ్చిన గొప్ప నాయకుడు పీవీ. ఉమ్మడి రాష్ట్రంలో ఆయనకి భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న దేశాన్ని అదుకున్నది పీవీ సంస్కరణలేనని పేర్కొన్నారు. జూలై 24, 1991 నాటి కేంద్ర బడ్జెట్ మన దేశ ఆర్థిక పరివర్తనకు మార్గం సుగమం చేసిందన్న ఆయన, పీవీ పదవీకాలం అనేక రాజకీయ, సామాజిక, విదేశాంగ విధాన విజయాలకు నాంది అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీవీ సోదరులు మనోహర్ రావ్, పీవీ శత జయంతి కమిట్ చైర్మన్ గీతారెడ్డి, గౌరవ చైర్మన్ వీ హనుమంత రావు, వైస్ చైర్మెన్ శ్రీధర్ బాబు, కన్వీనర్ మహేష్ గౌడ్, పొన్నాల లక్ష్మయ్య, షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, దానోజు శ్రవణ్, అనిల్ యాదవ్, మల్లు రవి, రుద్ర రాజు, వేణుగోపాల్, సీజే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

FORM G
INVITATION FOR EXPRESSION OF INTEREST
(Under Regulation 36A (1) of the Insolvency and Bankruptcy (Insolvency Resolution Process for Corporate Persons) Regulations, 2016

RELEVANT PARTICULARS

1.	Name of the Corporate Debtor	Indu Projects Limited
2.	Date of incorporation of Corporate Debtor	7th December, 2001
3.	Authority under which Corporate Debtor is incorporated/registered	Registrar of Companies(ROC), Hyderabad
4.	Corporate identity number/limited liability identification number of Corporate Debtor	U45200TG2001PLC038175
5.	Address of the registered office and principal office (if any) of the Corporate Debtor	1009, Indu Fortune Fields, 13th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 500072, Telangana
6.	Insolvency commencement date of the corporate debtor	05.03.2019 (although the Corporate Debtor was admitted into CIRP vide Order no. 372/7/HDB/2018 dated 25.02.2019, However the IRP was appointed vide order no. 372/7/HDB/2018 dated 05.03.2019)
7.	Date of invitation of Expression of Interest	16.07.2019
8.	Eligibility for resolution applicants under section 25(2)(h) of the Code is available at:	The detailed term sheet for invitation of Expression of Interest specifying eligibility criteria is available at the official website of Indu Projects Limited i.e. http://www.induprojects.com/ and the correspondence address mentioned against Serial No. 21
9.	Norms of ineligibility applicable under section 29A are available at:	the official website of Indu Projects Limited i.e. http://www.induprojects.com/and the correspondence address mentioned against Serial No. 21
10.	Last date for receipt of expression of interest	The interested parties/Prospective Resolution Applicants shall submit the EOI in a sealed envelope by 17:00 Hours on or before 28.07.2020 through speed/registered post or by hand delivery at below mentioned address: C/o Sumedha Management Solutions Pvt. Ltd. Ideal Plaza, 11/1, Sarat Bose Road, 4th Floor, South Block, Room No. 405, Kolkata - 700 020, West Bengal, India. E-mail: ip.induprojects@gmail.com The envelope should be super scribed as "EOI for Indu Projects Limited" in the name of "Anup Kumar Singh-Resolution Professional".
11.	Date of issue of provisional list of prospective Resolution Applicants	29-07-2020
12.	Last date for submission of objections to provisional list	03-08-2020
13.	Date of issue of final list of prospective resolution applicants	03-08-2020
14.	Date of issue of information memorandum, evaluation matrix and request for resolution plans to prospective resolution applicants	29-07-2020
15.	Manner of obtaining request for resolution plan, evaluation matrix, information memorandum and further information	Post receipt of EOI, access to Virtual Data Room containing request for resolution plan, evaluation matrix, information memorandum and further information w.r.t corporate debtor shall be provided to the shortlisted applicant after receipt of confidentiality undertaking duly executed as per Section 29(2) of the IBC at the sole discretion of Resolution Professional/CoC. Further Resolution Applicant may contact the Resolution Professional at the correspondence details mentioned against Serial No. 21 for obtaining the same.
16.	Last date for submission of resolution plans	07-08-2020 (since CIRP concludes on 05.09.2020)
17.	Manner of submitting resolution plans to resolution professional	The Resolution Plan along with all the supporting documents shall be submitted in a sealed cover in duplicate along with a password-protected pen drive containing the said Resolution Plan along with all the enclosures to the Resolution Professional at below mentioned address: C/o Sumedha Management Solutions Pvt. Ltd. Ideal Plaza, 11/1, Sarat Bose Road, 4th Floor, South Block, Room No. 405, Kolkata - 700 020, West Bengal, India. E-mail: ip.induprojects@gmail.com The envelope should be super scribed as "EOI for Indu Projects Limited" in the name of "Anup Kumar Singh-Resolution Professional".
18.	Estimated date for submission of resolution plan to the Adjudicating Authority for approval	As soon as approved by the CoC
19.	Name and registration number of the resolution professional	Name: Mr. Anup Kumar Singh Reg No. IBBI/IPA-001/IP-P00153/2017-18/10322
20.	Name, Address and e-mail of the resolution professional, as registered with the Board	Name: Mr. Anup Kumar Singh Address: 162/d/702 Lake Gardens, Kolkata, West Bengal -700045 E-mail: anup_singh@sumedhamanagement.com
21.	Address and email to be used for correspondence with the resolution professional	Address: Sumedha Management Solutions Pvt. Ltd. Ideal Plaza, 11/1, Sarat Bose Road, 4th Floor, South Block, Room No. 405, Kolkata - 700 020, West Bengal, India. Email ID: ip.induprojects@gmail.com
22.	Further details are available at or with	Anup Kumar Singh Sumedha Management Solutions Pvt. Ltd. Ideal Plaza, 11/1, Sarat Bose Road, 4th Floor, South Block, Room No. 405, Kolkata - 700 020, West Bengal, India. Email ID: ip.induprojects@gmail.com
23.	Date of publication of Form G	25.07.2020 (First published on 16.07.2019)

Notes:
1. The interested parties shall refer to the format for submission of the EOI and detailed terms and conditions uploaded on the official website of the Corporate Debtor i.e. http://www.induprojects.com
2. All the EOIs received will be reviewed by the RP as well as the CoC and thereafter further information /documents related to the process will be provided to the shortlisted parties. The RP/CoC shall have discretion to change the criteria for the EOI at any point of time.
3. RP/CoC reserves the right to cancel or modify the process/application without assigning any reason and without any liability whatsoever.
4. The CIRP period shall expire on 05.09.2020.

Sd/-
Anup Kumar Singh
Resolution Professional of Indu Projects Limited
Reg. No. IBBI/IPA-001/IP-P00153/2017-2018/10322
Registered Address: 162/d/702 Lake Gardens, Kolkata, West Bengal, 700045
E-mail: anup_singh@sumedhamanagement.com
Correspondence Address: Sumedha Management Solutions Private Limited
Ideal Plaza, 11/1, Sarat Bose Road, 4th Floor, South Block, Room No. 405, Kolkata - 700 020, West Bengal, India.
E-mail: ip.induprojects@gmail.com
Place: Kolkata
Date: 25.07.2020

కేటీఆర్‌కు ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్ , మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు సినీ రాజకీయ ప్రము ఖులు, అభిమానులు పెద్ద ఎత్తున విషెస్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు, రాజ్యసభ సభ్యదు జోగినపల్లి సంతోష్ ట్విటర్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే అన్నయ్య. మరెన్నో ఏండ్లు ప్రజాసేవలో కొనసాగాలి. మరిన్ని పెద్ద పదవులను చేపట్టాలి. మమ్మల్ని ప్రోత్సహిస్తూనే ఉండాలి. మీరొక ఐకాన్. సమకాలీన రాజకీ యాల్లో రెండో స్థానానికి నా సోదరుడు తప్ప మరెవరూ సాటిరారని చెప్పడానికి గర్వంగా ఉంది. చిన్నప్పుడు నీతో గడిపిన రోజులు మధురమైన జ్ఞాపకాలు అని సంతోష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో దిగిన చిన్ననాటి ఫొటోను సోషల్ మీడియాతో పంచుకున్నారు. అలాగే టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సైతం జన్మదిన శుభాకాంక్షలు డియర్ తారక్. ప్రజలకు సేవ చేయడానికి మరింత శక్తితో ముందుకు సాగాలి అంటూ తన

సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా కేటీఆర్ ఈరోజుతో 44వ ఏట అడుగుపెడుతున్న విషయం తెలి సిందే. అభిమానుల ట్వీట్లతో సామాజిక మాధ్యమాలు మారు మోగుతున్నాయి. సినీరంగానికి చెందిన పలువురు సోషల్ మీడియా వేదికగా కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయగా, రాష్ట్ర మంత్రి వర్గ సహచరులు మొదలుకుని పార్టీ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

TCIEXPRESS
LEADER IN EXPRESS
టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్
CIN: L62200TG2008PLC061781
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం.లు. 306 & 307, 1-8-271 నుండి 273, ఆగర్ ఫూసాల్ కాలండ్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500 003 (తెలంగాణా)
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్- 32, గురుగ్రామ్-122 001, హర్యానా.
టెలి : + 91 124 2384090, ఇమెయిల్: secretarial@tciexpress.in వెబ్‌సైట్ : www.tciexpress.in

30 జూన్ 2020తో ముగిసిన మూడు నెలల అంతానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు

క్ర.సం.	వివరములు	(ఇతరవిధంగా తెలిపితే తప్ప రూ.కోట్లలో) 3 నెలల అంతానికి 30 జూన్ 2020 (ఆడిట్ కాని)	3 నెలల అంతానికి 30 జూన్ 2019 (ఆడిట్ కాని)	సంవత్సరాంతానికి 31 మార్చి 2020 (ఆడిట్ అయిన)
1	అపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం)	90.21	256.90	1,036.33
2	పన్ను ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం), (పన్ను ముందు అసాధారణమైన అంశాలు మరియు/లేదా అసాధారణ పన్నువ్యయం)	1.26	28.33	116.98
3	పన్ను ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (అసాధారణమైన పన్నువ్యయం మరియు/లేదా అసాధారణ పన్నువ్యయం తరువాత)	1.26	28.33	116.98
4	పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (అసాధారణమైన పన్నువ్యయం మరియు/లేదా అసాధారణ పన్నువ్యయం తరువాత)	0.92	18.41	89.06
5	ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి [పన్ను తరువాత] మరియు ఇతర సమగ్ర ఆదాయానికి [పన్ను తరువాత] లాభం/(నష్టం) ఉంటుంది)	0.92	18.41	88.10
6	పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (రూ. 2/- ముఖవిలువ)	7.67	7.66	7.67
7	ప్రతిషేర్ ఆదాయం - బేసిక్ (వార్షికం కానిది) - రూపాయలలో			
	షేరీకు కనిష్ట అర్థన	0.24	4.81	23.23
	షేరీకు డైల్యూటెడ్ అర్థన	0.22	4.80	23.19

గమనిక:
1 సెబి లేదా్చున్నది 2015 సెబి (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిసక్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనావళిలోని 33 నిబంధన కింద స్టాక్ ఎక్స్చేంజీల వద్ద దాఖలు చేసి